గోడ కూలి వ్యక్తి మృతి

బండ్లగూడ, ఆగస్టు 24 : నిర్మాణంలో ఉన్న గోడ కూలి వ్యక్తి మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ వెంకట రామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ నౌ నంబర్ వద్ద ఓ ఇంటి నిర్మాణంలో భాగంగా హన్మంత్‌గౌడ్ (45) లేబర్ పని చేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అతనిపై గోడ కూలడంతో అక్కడ పని చేసే కార్మికులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. హన్మంత్‌గౌడ్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI
O.S No.62 OF 2023

BETWEEN:
Mr.B.Satyanarayana Reddy ... Plaintiff
AND
Manda Rajesh & Another ...Defendants
To,
Manda Rajesh S/o Veerraju, Age:39 years, Occ:Business, R/o. Flat No.G8, Praja Ashray, Zahid Nagar, Opp. Survey of India,Uppal, Ranga Reddy District,Hyderabad, T.S.

Sir,

Take notice that my client Sri. B. Satyanarayana Reddy filed the above suit O.S No.62 of 2023 seeking recovery of money among other reliefs. The summons in the above said suit could not be served against you and thus permitted the Plaintiff to serve notice by way of publication as substituted service and the matter is posted on 03.09.2024 for your appearance either in person or through your counsel at 10.30 A.M. If you fail to attend the court on the given date, the matter will be heard on merits and decided based on the material available on record.

(BY ORDER OF THE COURT)
ERANKI PHANI KUMAR, ADVOCATE
#101, Ground Floor, Xeno Summit Apartments Jaihind Enclave Road, Madhapur, Hyderabad-500081. **MOBILE No.9848048935**

ఆకట్టుకున్న ఆర్ట్ క్యాంప్

సిటీబ్యూరో, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ) : పరిచయ్ ఆర్ట్స్, సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్స్ సంయుక్తంగా జూబ్లీ హిల్స్ రోడ్ నం.36లో ఏర్పాటు చేసిన 'ది ట్వంటి ఫస్ట్ సెంచరీ' ఆర్ట్ క్యాంపును శనివారం ఫౌండేషన్ వ్యవస్థాపక ట్రస్టీ జయవంత్ నాయుడు ప్రారంభించారు. ఆర్టిస్టులు మారేడు రాము, సాయికుమార్, అభిషేక్, డి.తులసి, సయ్యద్ షేక్, ప్రణవి, విమల, అర్చన, మాధురి, చైతన్యం, కిశోర్ తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆదివారం రాత్రి 7గంటలకు ప్రముఖ ఆర్టిస్టు ఎన్ఎస్ బెంద్రే చిత్రకళా రంగానికి చేసిన సేవలపై ప్రొఫెసర్ ఆనంద్ గడప మాట్లాడుతారని జయవంత్ నాయుడు తెలిపారు.

30 లక్షల విలువైన అల్పాజోలం స్వాధీనం

ప్రధాన నిందితుడితో సహా ఐదుగురి అరెస్టు

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ) : గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత అల్పాజోలం తయారుచేస్తున్న ప్రధాన నిందితుడితో సహా ఐదుగురిని అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి శనివారం ఘట్‌కేసర్ ఎక్సైజ్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న మత్తుమందు విలువ సుమారు రూ.30లక్షలు ఉంటుందని వెల్లడించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన మేన శ్రీనివాస్ బీఎస్సీ చదివి ఓ ఫార్మా కంపెనీలో కెమిస్ట్‌గా కెరీర్ ప్రారంభించాడు. 1998లో హైదరాబాద్‌కు వచ్చి 2016 వరకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం చేశాడు. అనంతరం మిత్రులు చంద్రశేఖర్, రాంబాబు, లక్ష్మణ్‌తో కలిసి అల్పాజోలం తయారీకి కూకట్‌పల్లి వై జంక్షన్ సమీపంలోని నర్మదా కెమికల్స్ యజమాని రాజేశ్వరరావును సంప్రదించారు. సీపీ రెడ్డి అనే శాస్త్రవేత్త నుంచి అల్పాజోలం ఫార్ములాను కొనుగోలు చేసి తయారీకి పూనుకున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తిని సంప్రదించగా అతను కొనుగోలు చేస్తానని చెప్పడంతో ఘట్‌కేసర్ సమీపంలోని కాచవానిసింగారంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని తయారీ మొదలుపెట్టారు. విశ్వసనీయ సమాచారంతో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం అడిషనల్ ఎస్పీ భాస్కర్ నేతృత్వంలో మత్తుమందు తయారీ కేంద్రంపై దాడి చేసి అల్పాజోలం, ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి పాల్గొన్నారు.

గ్రేటర్‌లో పలు చోట్ల వాన జల్లు

సిటీబ్యూరో, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. శనివారం రాత్రి 10గంటల వరకు అత్యధికంగా పటాన్‌చెరులో 1.78సెం.మీలు, బీహెచ్‌ఈఎల్‌లో 1.25సెం.మీలు, కుత్బుల్లాపూర్, లింగంపల్లి తదితర ప్రాంతాల్లో 1.0సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. అల్పపీడనం కొనసాగుతుండటం వల్ల రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. వర్షం ప్రభావంతో ఉష్ణోగ్రతలు స్వల్పంగా పడిపోయాయి. ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 28.2డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24.0డిగ్రీలు, గాలిలో తేమ 73శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

అందరూ డుమ్మా కొట్టారు..

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారుల ఇష్టారాజ్యం

కార్యాలయంలో పత్తాలేని అధికారులు, సిబ్బంది

సంతకం పెట్టిండ్రంటే అంతే..

ఏ విభాగం అధికారులు విధుల్లో ఉండరు..

బడంగ్‌పేట, ఆగస్టు 24 : అందరూ కార్యాలయానికి డుమ్మా కొట్టారు. ఏ విభాగంలో అధికారులు కనిపించలేదు. అంతా గప్ చుప్‌గా జారుకున్నారు. సమయ పాలన పాటించని అధికారులపై జనం పెదవి విరుస్తున్నారు. పై అధికారులు వస్తే వీరి పరిస్థితి ఏమిటి. ఆఫీసును ఖాళీ చేసిపోయేంత పని ఏమున్నదని స్థానికంగా చర్చించుకుంటున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల ఇష్టారాజ్యం నడుస్తోంది. శనివారం ఏ విభాగంలో కూడా అధికారులు కనిపించలేదు. కానీ సంతకాలు పెట్టారు. కమిషనర్, మెనేజర్, ఆర్వో, శానిటేషన్, ఇంజినీరింగ్, కంప్యూటర్ సెక్షన్, రికార్డు సెక్షన్, ఇన్‌వార్డు ఏ విభాగంలో కూడా అధికారులు సిబ్బంది ఎవరూ లేరు. వివిధ పనుల కోసం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన వారు పడిగాపులు కాచారు. చూసి చూసి చివరకు వెళ్లిపోయారు. పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఆఫీస్ అంతా ఖాళీ చేశారు. అన్ని విభాగాలకు డోర్లు పెట్టి వెళ్లిపోయారు. మధ్యాహ్న సమయంలో ఏ ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారికి సమాచారం ఇవ్వడానికి ఏ ఒక్క అధికారి లేక పోవడం పట్ల విస్తుపోయారు. పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

సీయింట్ మార్టిన్ ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థి నేతలు

దూలపల్లి సీయింట్ మార్టిన్ ఎదుట

విద్యార్థి సంఘాల ఆందోళన

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 : విద్యార్థుల నుంచి అత్యధికంగా ఫీజులు వసూలు చేసింది ఓ కళాశాల యాజమాన్యం. తీరా ప్రభుత్వం నూతన విద్యావిధానంలో భాగంగా మార్పులు తీసుకురావడంతో అనుకున్న మేరకు విద్యార్థులకు సీట్లు దక్కలేదు. దీంతో దూలపల్లి సీయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట శనివారం విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేశారు. మొదటి విడత నుంచి మూడో విడత వరకు కళాశాలలో ముందస్తుగా చేరి డొనేషన్ల రూపంలో నగదు చెల్లించినా చివరకు వారికి సీట్లు దక్కకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయం రాకముందే కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు లేనిపోని ఆశలు రేకెత్తించి లక్షల్లో ఫీజులను డొనేషన్ల పేరిట వసూలు చేసి వారిని నిలువుదోపిడీకి గురి చేస్తున్నాయని ఆరోపించారు. కాగా కళాశాల యాజమాన్యం మాత్రం సీటు దక్కని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ముందస్తుగా లోపలికి అనుమతించి వారితో రీఫండ్ చేయాలా..? ఇతర కళాశాలల్లో సీటు మార్చించేలా, ఇతర కోర్సుల్లో అవకాశం కల్పించే అవకాశాలపై నచ్చజెప్పే ప్రయత్నాలు చేశారు. ముందస్తు ఆలోచనతో కళాశాల వద్ద ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా కళాశాల యాజమాన్యం ప్రైవేట్ బౌన్సర్లతో పాటు పేట్ బషీరాబాద్ పోలీసులతో రక్షణ పొందారు. పూర్తిస్థాయిలో ఎవరిని లోనికి అనుమతించకుండా ప్రధాన గేట్లు మూసివేయించారు. ఏది ఏమైనప్పటికి ఇటు ప్రైవేట్ కళాశాలలో ముందస్తు హడావిడితో పాటు అటు ప్రభుత్వం ఆలస్యంగా తగు నిర్ణయాలు తీసుకోవడం పట్ల తాము తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని విద్యార్థులు వాపోయారు.

కోర్టు ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణం కూల్చివేత

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 : అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు. నియోజకవర్గంలోని సుభాష్‌నగర్ డివిజన్ పరిధి.. సూరారం ఓం జెండా వద్ద రెండంతస్తుల అక్రమ నిర్మాణాన్ని కుత్బుల్లాపూర్ మున్సిపల్ అధికారులు, సూరారం పోలీసుల సమక్షంలో కూల్చివేశారు. ఒకే స్థలంలో రెండు రిజిస్ట్రేషన్లు అయ్యాయని, దీనికి తోడు మహమూద్ అనే వ్యక్తి అక్రమంగా తన స్థలాన్ని ఆక్రమించి రెండంతస్తుల భవన నిర్మాణం చేశాడని.. 2017లో సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీ సుందర్‌నగర్‌కు చెందిన బాధిత మహిళ రజిత హైకోర్టును ఆశ్రయించింది. దీంతో కోర్టు విచారణ జరిపిన అనంతరం బాధితురాలికి న్యాయం చేకూర్చేలా కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులను అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు, సూరారం పోలీసుల సహకారంతో కూల్చివేశారు.

తాగిన మైకంలో గొడవ.. వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 24 : తాగిన మైకంలో పండ్ల దుకాణం నుంచి సెల్‌ఫోన్, డబ్బులు తీసుకున్నాడని.. తిరిగి ఇవ్వాలని కోరిన నేపథ్యంలో జరిగిన గొడవలో ఓ వ్యక్తి చనిపోయాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మెదక్ జిల్లా బేజరాన్‌పల్లికి చెందిన పి.దత్తు (24) నగరంలోని అడ్డగుట్టలోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ, వాటర్ సప్లయర్‌గా పనిచేస్తున్నాడు. మెదక్ జిల్లా నర్సాపూర్, చిప్పతుర్తి, రెడ్డిపల్లికి చెందిన మహమ్మద్ ఉస్మాన్ (36) అడ్డగుట్టలోని శంకర్ విల్లాస్ ఎదురుగా తోపుడు బండిపై పండ్లు అమ్ముకుని జీవిస్తున్నాడు. ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడంతో ఉస్మాన్‌కు, దత్తుకు పరిచయం ఏర్పడగా, ఇద్దరు కలిసి అప్పుడప్పుడు మద్యం తాగుతుంటారు. కొంతకాలంగా దత్తు పని మానేసి జులాయిగా తిరుగుతున్నాడు. కాగా, శుక్రవారం రాత్రి ఉస్మాన్ పండ్లషాపు వద్దకు వచ్చిన దత్తు బండిపై ఉంచిన సెల్‌ఫోన్, రూ.400 తీసుకున్నాడు. తీసుకున్న సెల్‌ఫోన్, డబ్బులను ఇవ్వాలని ఉస్మాన్ కోరగా వారిద్దరి మధ్య గొడవ మొదలైంది. ఇద్దరు మద్యం మత్తులో ఉన్నారు. కాగా, కర్రతో దత్తు తలపై ఉస్మాన్ కొట్టడంతో అతడు మరణించాడు. పోలీసులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకొని ఉస్మాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

40 బాటిళ్ల హాష్ ఆయిల్ స్వాధీనం

అల్లాపూర్, ఆగస్టు 24 : ఈజీ మనీకి అలవాటు పడి గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు విక్రేతలను అల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం... అల్లాపూర్ లక్ష్మీనగర్‌లో నివాసముంటున్న మేకల లీలా వెంకట శివరాం ఆంధ్రప్రదేశ్ నుంచి బతుకు దెరువుకోసం హైదరాబాద్‌కు వచ్చి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గంజాయికి అలవాటు పడి చాలీ చాలని జీతంతో ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో గంజాయి విక్రయించి ఎక్కువ డబ్బులు సంపాదించాలని శివరాం నిర్ణయించుకున్నాడు. గంజాయితో పాటు హాష్ ఆయిల్‌ను విక్రయించే పరిచయస్తుడు నూతక్కి సనీత్ అలియాస్ సన్నీతో కలిసి తన రూములో కొంత నిల్వ ఉంచుకుని మాదాపూర్ పర్వత్‌నగర్ ప్రాంతాల్లో తెలిసిన కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. యథావిధిగా శుక్రవారం కూడా లక్ష్మీనగర్‌లోని తన రూములో హాష్ ఆయిల్‌ను నిల్వ ఉంచి విక్రయిస్తున్నాడన్న సమాచారంతో అల్లాపూర్ పోలీసులు తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 160 గ్రాముల (40బాటిళ్ల) హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

రూ.11.5లక్షల విలువైన పాల పౌడర్ సీజ్

సిటీబ్యూరో, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): కర్ణాటక కేంద్రంగా గడువుతీరిన పాల పౌడర్‌ను విక్రయిస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఓ ఘరానా మోసగాడిని నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.11.5లక్షలు విలువ చేసే 5280 కిలోల గడువుతీరిన పాల పౌడర్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ముషీరాబాద్‌కు చెందిన చిట్టబోయిన దామోదర్ తార్నాకలో మిల్క్‌పౌడర్ షాపును నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అధిక లాభాల కోసం చౌక ధరకు లభించే గడువు తీరిన పాల పౌడర్‌ను విక్రయించాలని పథకం పన్నాడు. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం 'క్షీర భాగ్య పథకం' కింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేసే గడువు తీరిన పాల పౌడర్‌ను షోలాపూర్‌కు చెందిన రవికిరణ్ వద్ద నుంచి కిలో రూ.180 చొప్పున కొనుగోలు చేసి, నగరంలోని వ్యాపారులకు కిలో రూ.210 చొప్పున విక్రయిస్తున్నాడు. ఈ పాలపౌడర్‌తో నగరంలోని వీధి వ్యాపారులు, హోటళ్లు, మిఠాయి దుకాణాల నిర్వాహకులు స్వీట్లు, పన్నీర్ వంటి తినుబండారాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు జీహెచ్ఎంసీ, ఫుడ్‌సేఫ్టీ అధికారులతో కలిసి దామోదర్ మిల్క్‌సెంటర్‌లో తనిఖీ చేసి నిందితుడిని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.11.5లక్షల విలువైన గడువు తీరిన పాల పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS SERVICES

★మీరు నాన్-రెసిడెన్షియల్ హైదరాబాద్ వారా? మీ ప్రాపర్టీలకు అన్నిరకాల సర్వీసుల గురించి ఆలోచిస్తున్నారా...? మీకు కావలసిన A to Z సర్వీసుల కోసం మా యూనివర్సల్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌ను సంప్ర॥ 9666626869 / 9666606269. NT-336706

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546. NT-331717

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

TOURS & TRAVELS

★23/09 రామేశ్వరం, అరుణాచలం, శ్రీరంగం 22 యా॥ 10 రో॥; *19/10 8 జ్యోతి॥, 4 ద్వార॥ 13 రో॥; *05/12 కాశీలో 9 ని॥; *09/09/25 కాశీ, రేపాల్, ముక్తినాథ్ 13 రో॥; *20/01/25 గంగాసాగర్, గౌహతి, బైద్యనాథ్ 12 రో॥. భాస్కర రావు, Ph: 9848486847. NT-332519

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587

★రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ దగ్గర FOXCON & TSIIC దగ్గరలో HMDA లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. నియర్ by IT సెక్టార్. సంప్ర॥ 9603849814. NT-332577

★800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

LAND FOR SALE

★Land For Sale: Acres 8-00 Gts., Near Ramky & Signature Villas, Near Tukkuguda, One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Ph: 9618537642. NT-331672

FARM HOUSE FOR SALE

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

WANTED

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804. NT-339549

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

WANTED

Wanted Telecallers (Male & Female), DRA & NON DRA FIELD Executives for Collection in Familiar Banking Sector. Office Location at Ramanthapur.
Contact: 8309295326

WANTED TEACHERS

★Wanted Teachers for CRPF Public School: TGT (Computers)-1, PRT (Telugu)-1, PRT (Mother Teacher)-1, PRT (English)-1, Occupational Therapist-1, Speech Therapist-1, Lab Attender-1. Interviews on: 29-08-2024 (Thursday) @ 09.30 AM. Interested Candidates Walk-in-Interview along with Original Documents at CRPF Public School, GC CRPF, Jawahar Nagar, Secunderabad. NT-2150

CHANGE OF NAME

★I, KOTAMARTHI VIKRAM RAGHU, S/o. Kotamarthi Venu, R/o. 1007 Phoenix B Wing, Meenakshi Sky Lounge, Hitech Road, Khanamet, Kondapur, Serilingampally, R.R. District-500 084. I am a holder of Passport bearing Passport No. Z2936296, I declare that as per My Pasport My Father's Name was mistakenly wrongly mentioned as KATAMARTHI VENU. But, My Father's correct Name shall henceforth be known as KOTAMARTHI VENU. NT-331753

★I, JESAL SHETH, D/o. Atul Sheth, R/o. 3-3-835/2, A-3, Meera Niketan Apt., Kutbiguda Main Road, Kachiguda, Hyderabad-500 027, have Changed My Name from JESAL ATUL SHETH to JESAL SHETH, D/o. Atul Sheth for all purposes. NT-11754

★I, MURKI ROOPA, W/o. Murki Damoder, R/o. H.No. 13-10-18/a, New Gaddiannaram, PNT Colony, Goutham Nagar, Dilsukhnagar, Saroornagar, K.V.Rangareddy, Telangana-500 060, have Changed My Name to MURKI SWAROOPA RANI for all purposes. NT-11755

LOST

★I, B.ASHA LATHA, W/o. B.Chandra Sekhar, R/o. 20-99/1, Malkajgiri, Hyd-47. I Lost My Original Sale Deed Doc.No. 1678/2019 while shifting. If found, Ph: 9912385551. NT-98288

★I, DENDI PRASANNA REDDY, W/o. Dayakar Reddy. Lost My Original Link Document No. 1749/2011, Plot No. 151, Survey No. 18 & 19, Manneguda Village, Hayathnagar Mandal, Rangareddy Dist. If found, plz. Cont: 9299908060. NT-8859

★I, YERUVA SHOW REDDY, S/o. Yeruva Salmohan Reddy, R/o. H.No. 4-28, Lilipur (V), Maheshwaram (M), R.R. Dist., T.S-509 325. That I have Lost My Original Regd. Sale Deed Doct.No. 9877/2006, Dated 14/08/2006, Reg. at SRO Shamshabad, Lost on Dated 18-08-2024 at Thondupally area. If any found, please Call: 9908616119. NT-336767

★I, D.రవీంద్ర కృష్ణ, S/o. దివంగత డి.వి. కృష్ణారావు, R/o. F.No. 402, CSR ఎస్టేట్స్, శ్రీ సాయి నగర్, మాదాపూర్, T.S. నా ఒరిజినల్ సేల్‌డీడ్‌లు: Doc.No. 2474/2009 (సబ్-రిజిస్ట్రార్, సరూర్ నగర్) & Doc.No. 4773/2016 (సబ్-రిజిస్ట్రార్, భువనగిరి) నేను హైదరాబాద్‌లోని మాదాపూర్-జూబ్లీహిల్స్ మధ్య ప్రయాణిస్తున్నప్పుడు పోగొట్టుకున్నాను. ఎవరికైనా కనిపిస్తే దయచేసి కాల్ చేయండి. నెం: 8187834739 (రివార్డ్ చేయబడుతుంది). NT-332635

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- పూర్తి వివరాలకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, HO-2-401, 1-7, 8 & 9, Krishnapuram, Sec. No.16, Sanjeev Hills, Hyderabad-34 Cell: 9848077857

రంగారెడ్డి జిల్లా : 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | అబిడ్స్, మెహిదీపట్నం : 9182777126 | మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ సంచాలకులు , ఐఏఎస్ డా.గోపి తదితరులు

పీవీ వర్సిటీ సేవలు అభినందనీయం

పశుసంవర